సూర్య
నేటి దినపత్రిక
18వ
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,14 ఏప్రిల్ 2025
8 పేజీలు


## ఒంటరి మహిళకు గ్లోబల్ సపోర్ట్ ఆర్థిక సహకారం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ఒంటరి మహిళకు గ్లోబల్ సపోర్ట్ఆర్గనైజేషన్ ఆదివారం ఆర్థిక సహాయం అందించింది. బంగారు గూడానికి చెందిన వెంకటలక్ష్మి అనే ఆమె భర్తసుమారు 6 నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించాడు. ఆమెకు ఇద్దరు చిన్న పిల్లలు. నిరుపేద కుటుంబం, ఆమెకు ఎటువంటి ఆధారం లేదు. దీనితో గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ను సంప్రదించింది.దాతల ద్వారా 6నెలల పాటు నెలకు రూ.4వేల చొప్పున ఆర్థిక సహాయం కోరడం జరిగింది. అందుకు గ్లోబల్ సపోర్ట్ సంస్థ ఫౌండర్ త్రికళ దాతల ద్వారా 24 వేల రూపాయలు సేకరించి ఆమెకి మూడు దఫాలుగా రూ. 8వేల చొప్పున అందించడం జరిగింది.అంతే కాకుండా ఆమె జీవనోపాధికి ఏదైనా చిరు వ్యాపారం చేసుకునే లాగా దాతల ద్వారా మరలా ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ట్రస్టీ చెన్నా జనార్దన్ తెలిపారు. రాధిక ఈ కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించారని త్రికళ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్

- తరువాయి 2లో..

### కొట్టేస్తాం - నరికేస్తాం అంటే

# నాలుక చీరేస్తాం

- వందల కోట్లు కాజేశావ్ - త్వరలో జైలుకు వెళ్తావ్
- మాజీ మంత్రి కారుమూరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర మంత్రి వర్మ
- నోరు అదుపులో పెట్టుకోకపోతే కాళ్ళు ,చేతులు నరికేస్తామని హెచ్చరిక





**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** వైసీపీ మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మరోసారి రెచ్చగొట్టే విధంగా మాట్లాడకుండా నోరు అదుపులో పెట్టుకోకపోతే కాళ్లు, చేతులు నరికేస్తామని,నోరు మూసుకొని ఇంట్లో కూర్చోవాలని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ హెచ్చరించారు. ఆదివారం సాయంత్రం యలమంచిలి మండలం ఊటాడ, యలమంచిలి గ్రామాల్లో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డా.నిమ్మల రామానాయుడుతో కలిసి రూ.1కోటి 78లక్షలనిధులతో చేపట్టనున్న లింక్ రోడ్లు,జల్ జీవన్ మిషన్ మంచినీటి పథకం పనులకు శంకుస్థాపనలు చేశారు.అనంతరం యలమంచిలి గ్రామంలో మన రైతు - మన పాలకొల్లు కార్యక్రమంలో భాగంగా జరిగిన సభకు టిడిపి మండల అధ్యక్షుడు మామిడి శెట్టి పెద్దిరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ వర్మ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ గత ఐదుసంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, సర్పంచ్‌స్థాయి నుండి మంత్రుల వరకు అందిన కాడికి దోచుకు తిన్నారని,కారుమూరి తణుకులోవందలకోట్లు కాజేశాడని, త్వరలో జైలుకు వెళ్తావని ఆగ్రహంగా అన్నారు.పేర్ని నాని,కొడాలి నాని,అంబటి రాంబాబు,అనిల్ కుమార్ యాదవ్ వంటి ఎందరో నోటికి అదుపులేకుండా మాట్లాడారని అన్నారు.ప్రజలు ఏదైనా అభివృద్ధి పనులు చేయాలని కోరితేవారిపై కేసులుపెట్టి వేధించే పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. అందువల్లే వైసిపి పాలనకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారని, అయితే ప్రజలు ఈ స్థాయిలో బుద్ధి చెప్పినా వైసిపి నాయకుల్లో మార్పు రాలేదని వివరించారు.గతంలో రైతులను ఎర్రి పప్ప అని సంబోధించినమాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇటీవల మేము మళ్ళీఅధికారంలోకి వస్తాం.వచ్చినతరువాతకూటమి నాయకుల ను ఇళ్లల్లోంచి లాక్కొచ్చి నరికేస్తామని అహంకారంతో మాట్లాడిన ఎర్రి పప్పుకు చెబుతున్నాను. మరోసారి

- తరువాయి 2లో..



# ఆక్వా రైతులను ఆదుకుంటాం

- శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు వెల్లడి




**ఉండి,మేజర్‌న్యూస్ :** ఆక్వా రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని శాసనసభ ఉప సభాపతి,స్థానిక ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. ఉండి - భీమవరం రోడ్‌లోని 165 వ జాతీయ రహదారి పక్కన ఉన్న కోట్ల ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఆక్వా రైతుల ఆత్మీయ సదస్సు కనుమూరి రఘురామ కృష్ణంరాజు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సదస్సుకు జిల్లాలోని ఆక్వా రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా రఘు రామ కృష్ణంరాజు మాట్లాడుతూ ఆక్వా రైతులు ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదన్నారు. ఆక్వా రైతులకు మంచి రోజులొస్తాయని తెలిపారు. రైతులు అధిక దిగుబడి సాధించాలంటే నాణ్యమైన సీడ్,ఫీడ్ వాడాలన్నారు. ఆక్వా చెరువులోని నీటిని పంట కాలువల్లోకి వదిలితే సహించేది లేదని హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే 100కౌంట్ రొయ్యకు కనీసం మద్దతు ధరగా రూ240 ఉండాలని సుబ్బరాజు,తాడినాడ

- తరువాయి 2లో..

## పొలసానిపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి అవమానం

- జయంతికి ఒకరోజు ముందుగానే అల్లరిమూకల అలజడి
- ఉద్రిక్త వాతావరణం - రంగంలోకి డాగ్ స్క్వాడ్







**భీమడోలు,మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి భీమడోలు మండలంపోలసానిపల్లిలో ఘోర అవమానం జరిగింది.ఈనెల 14వ తేదీ సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు జరగనున్న తరుణంలో గుర్తు తెలియని దుండగులు ఈదారుణానికి ఒడిగట్టారు. పొలసానిపల్లి గ్రామంలో ద్వారకాతిరుమల రహదారి పక్కన ఆవిష్కరణకు సిద్ధంగా ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గుర్తుతెలియని దుండగులు చెప్పులు దండ వేసారు.

- తరువాయి 2లో..

## కాపు,బీసీ,ఈబిసి రుణాల లక్ష్యం నెరవేరేనా ?

- రాజకీయ పలుకుబడితో అర్హులకు రుణాలు దక్కేనా ?
- సిబిల్ లేకపోతే ఇచ్చేది లేదంటున్న బ్యాంక్ అధికారులు !



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** వివిధ కార్పొరేషన్ల ద్వారా యూనిట్లు నెలకొల్పుకునేందుకు ఆర్థికంగా వెనుక బడిన వారికి ప్రభుత్వం ఏటా సబ్సిడీతో కూడిన రుణాలు అందజేసేది. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించారు గాని ఆ కార్పొరేషన్ల ద్వారా ఎవరికి రుణాలు ఇవ్వలేదు. కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు ఏడాది కావస్తుంది. కాపు, బిసి,ఈబీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందజేసేందుకు ఆన్లైన్‌ద్వారా దరఖాస్తులు స్వీకరించడం, ప్రభుత్వ అధికారులు, బ్యాంకు అధికారులతో ఇంటర్వ్యూలు కూడానిర్వహించారు.గతంలో ఎవరికైనా రుణాలు ఇవ్వాలంటేసంబంధిత బ్యాంకులలో ఎక్కువ ఆర్థిక లావాదేవీలు జరిపేవారు రికమండేషన్ చేసిన, లేదా అధికార పార్టీ నాయకులు సిఫార్సు చేసిన రుణాలువచ్చేవి.ఇటీవలకాలంలో ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు రుణాలు ఇవ్వాలంటే సిబిల్ స్కోర్ ఎక్కువగా ఉండాలి.

- తరువాయి 2లో..

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



**పోలవరం,మేజర్‌న్యూస్ :**భారతరాజ్యాంగనిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఎటువంటిఅలజడలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని పోలవరంసి.ఐ బాలసురేష్ బాబు సూచించారు. ఆదివారం మండలంలోని అంబేద్కర్ విగ్రహాలను ఎస్.ఐ.ఎస్.ఎస్.ఎస్. పవన్ కుమార్ తో కలిసి పరిశీలించారు.జయంతి ఉత్సవాల నిర్వాహకులకు పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. కొత్త పైడిపాక అంబేద్కర్ విగ్రహ ప్రాంతంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతులు జరుపుకోవడం హర్షించదగినవిషయం అన్నారు.వేడుకలను నిర్వహించే వారు ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత ఉందన్నారు.ర్యాలీ చేసేటప్పుడు ఉద్రిక్తలు తలెత్తకుండా సామరస్యంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ర్యాలీ సమయంలో యువకులు గొడవలు పడకూడదని హితవు చెప్పారు.ఏమైనా ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అన్నారు. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి, ఆయన స్ఫూర్తితో ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది కె.శ్రీనివాస్,కోటి,నవ చైతన్య అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు ఈర్నాల జాన్,కవల.గంగాధర్,రాపాక వెంకటేశ్వరరావు,బచ్చల ముత్యాలు,రాపాక గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్షలు



**పెదపాడు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్‌లోని డా.బి.ఆర్. అంబేద్కర్ గురుకులాల్లో చేరేందుకు నిర్వహించే ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం జరిగిన 5వ తరగతి ప్రవేశ పరీక్షకు 143 మంది దరఖాస్తు చేసుకోగా 115 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష కు 259 మంది దరఖాస్తు చేసుకోగా 198 మంది హాజరయ్యారు. పరీక్షల అనంతరం, కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి 5వ తరగతి విద్యార్థులకు పులిహొర పాకెట్స్ ,ఇంటర్మీడియట్ విద్యార్థులకు మజ్జిగ పంపిణీ చేశారు.

## నేడు జరిగే అంబేద్కర్ జయంతి సందర్భంగా భారీ బైక్ ర్యాలీ

**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం భారీర్యాలీ నిర్వహించేందుకు దళిత జేఏసీ ఏర్పాట్లు చేస్తుంది. పట్టణంతో పాటు మండలంలోని అనేక గ్రామాల్లో ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని గ్రామా ల్లోనూ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. సోమవారం ఉదయం9 గంటలకు మండలంలోని మంగళ గుంట పాలెంలో బయలుదేరి సీతారాంపురం,రుస్తుం బాధ,పీతల వారి పేట, మిషన్ హై స్కూల్ మీదుగా అంబేద్కర్ సెంటర్కు చేరుకుంటుంది. అక్కడినుండి మెయిన్ రోడ్, స్టీమర్ రోడ్,బస్టాండ్ రోడ్, చర్చి రోడ్, రైల్వే స్టేషన్ రోడ్, సరిపల్లి, మల్లవర లంక,మల్లవరం, కొప్పర్రు,లిఖితపూడి మీదుగా నక్కావారి పేట వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తామని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న అంబేద్కర్ అభిమానులు, దళిత నాయకులు, యూత్, ఎంప్లాయిస్, మీ గ్రామాల్లో కార్యక్రమం ముగించుకుని పార్టీలకతీతంగా ఈ ర్యాలీకి ఉదయం 10 గంటలకు అంబేద్కర్ సెంటర్ చేరుకుని ర్యాలీలో పాల్గొనవలసిందిగా కోరారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారికి కౌన్సిలింగ్



**నూజివీడు,మేజర్ న్యూస్:** నూజివీడు డిఎస్పి కె.వి.వి.ఎన్.వి ప్రసాద్ ఆదేశాల మేరకు ఆదివారం టౌన్ ఇన్‌స్పెక్టర్ సత్య శ్రీనివాస్ నేతృత్వంలో,ఎస్ఐ జ్యోతిబాసు,పోలీస్ సిబ్బంది కలిసి పట్టణంలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్న వ్యక్తులపై ప్రత్యేక నిఘా వేసి చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో పట్టుబడిన వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా మద్యం సేవించడం నేరమని,తద్వారా శాంతి భద్రతలకు భంగం కలుగుతుందని వారికి అవగాహన కల్పించారు. ప్రమాదకర ప్రవర్తనను నిరోధించేందుకు పోలీసులు గట్టి చర్యలు తీసుకుంటారని, ప్రజల శాంతి భద్రత కోసం ఉన్నామని పోలీసులు తెలిపారు. ప్రజలు ఇలాంటి ఘటనలపై పోలీసులకు సహకరించాలని,ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారి సమాచారాన్ని డయల్ 112 లేదా టౌన్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 089779 17599కు తెలియజేయాలని,సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమ్మపాలెంలో ఉచిత వైద్య శిబిరం





దెందులూరు,మేజర్‌న్యూస్: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మపాలెం గ్రామంలోని పాఠశాల నందు జరిగిన ఉచిత వైద్య శిబిరంను లయన్స్ జిల్లా గవర్నర్ కాకరాల వేణుబాబు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్బులు ద్వారా పేద ప్రజలకు అవసరమైన అనేక సేవలు అందిస్తున్నామన్నారు. జిల్లా మాజీ గవర్నర్,ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పి.విజయ భాస్కరరెడి నేతృత్వంలో ఉచిత కంటి వైద్య శిబిరం అండ్ ప్రముఖ హార్ట్ వైద్య నిపుణులు డాక్టర్ ఏ.ప్రసన్నకుమార్ నేతృత్వంలో ఉచిత గుండె వైద్య శిబిరంను నిర్వహించారు.140 మందికి వైద్య సేవలు అందించారు. 32 మందికి కంటి శుక్లాల శస్త్ర చికిత్సలు అవసరమని త్వరలో చేయటం జరుగుతుందని తెలిపారు.గుండె, ఊపిరితిత్తులు,షుగరు రోగులకు తగిన వైద్య పరీక్షలు,సలహాలు, ఉచితంగా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఎం.చలపతిరావు, పూర్వపు జిల్లా గవర్నర్ వేమా కోటేశ్వరరావు,లయన్స్ జిల్లా నాయకులు ఎం.శ్రీహరి, ఎల్. వెంకటేశ్వరరావు, వి.విష్ణుకుమార్, రీజియన్ చైర్మన్ వి.రత్నకుమార్, క్లబ్ కార్యదర్శి కె.బాలకృష్ణ, సభ్యులు జె.రాఘవ,కె.ప్రసాద్, సిహెచ్ పవన్ కుమార్,కె.ప్రసాదబాబు, పి.సుబ్రహ్మణ్యం,ఎస్.పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.ఈ వైద్య శిబిరానికి సూర్య మోటార్స్ అదినేత చామర్తి కృష్ణారావు ఆర్థిక సహకారం అందించారు.

## ఎస్వికెపి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పితాని



**పెనుగొండ,మేజర్‌న్యూస్:** ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మరియు పితాని వెంకన్న జూనియర్ కళాశాల విద్యార్థులను స్థానిక శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అభినందించారని ప్రిన్సిపాల్ కొల్లి వేంకట రామ సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం కళాశాల పాలకవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పితాని సత్యనారాయణ బైపీసీలో 984 మార్కులు సాధించిన పెదపూడి సుప్రియ, అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ కోర్సులో 987 మార్కులు సాధించిన కొండవీటి ఆదిత్య యశస్వి, ప్రథమ సంవత్సరం హెచ్ఈసి చదువుతున్న అంధ విద్యార్థి తమ్మిరిసి సుబ్రహ్మణ్యం 463 మార్కులు సాధించినందుకు విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అభినందించి ఒక్కొక్కరికి 5 వేల రూపాయలు ప్రోత్సాహకాన్ని చెక్కుల రూపంలో అందించారు. విద్యార్థులు మరియు తల్లిదండ్రులను పాలకవర్గ అధ్యక్షుడు తాడి నాగిరెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు, కోశాధికారి ఉద్దగిరి లవ కుమార్, పాలకవర్గ సభ్యులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు , గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుని ఐ.పద్మావతి మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు

## జర్నలిస్ట్ ఉదయభాస్కర్‌కి దాసరి సేవ రత్న అవార్డు




**ఏాలకొల్లు, మేజర్‌న్యూస్:**సీనియర్ జర్నలిస్ట్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్ము లూరి ఉదయ భాస్కరరావు దాసరి సేవ రత్న అవార్డుకి ఎంపిక య్యారు. హైదరాబాదులో మే 1 న ప్రసాద్ ల్యాబ్‌లో ఈ అవార్డును అంద జేస్తామని సినీ నిర్మాత దాసరి ఫిలిం అవార్డ్స్ పౌండర్ చైర్మన్ తుమ్మల పల్లి రామ సత్య నారాయణ తెలిపారు. దర్శకరత్న దాసరి నారాయణరావు పేరు మీద ఇస్తున్న ఈ అవార్డులను వారి వారి రంగాల్లో ప్రతిభను గుర్తించి ప్రతి ఏడాది ఇస్తున్నామన్నారు. ఈ అవార్డులు కమిటీకి ఫౌండర్ మడిపడిగే రాజు,కొత్త వెంకటేశ్వరరావు ఈ అవార్డుల ఎంపిక కు చిత్ర పరిశ్రమకు చెందిన నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ,నిర్మాత సి. కళ్యాణ్, దర్శకుడు రేలంగి నరసింహారావు, సినీ జర్నలిస్ట్ ప్రభు తదితరులు ఎంపికలో పాల్గొన్నారని పౌండర్ చైర్మన్ తుమ్మలపల్లి రామ సత్యనారాయణ తెలిపారు.ఇప్పటికే జాతీయ,రాష్ట్ర,జిల్లా అవార్డులు పొందిన జర్నలిస్టు ఉదయ భాస్కర్ దాసరి సేవ రత్న అవార్డు కి ఎంపిక అవటం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.


## Name change

I VEERLA S CH S N V M V KUMAR S/O VEERLA SATYANARAYANA DR.NO:1-13-23/A CHERUVU STREET, GOLLAGUDEM CENTER, TADEPALLIGUDEM , WEST GODAVARI, ANDHRA PRADESH , I HAVE CHANGED MY NAME FROM VEERLA S CH S N V MURALIKRISHNA VARUN KUMAR (OLD NAME) TO VEERLAS CH SNVMV KUMAR (NEW NAME) HENCE FORTH I AM BEING CALLED VEERLAS CH SNVMV KUMAR FOR ALL PURPOSES

# క్రీడాకారులను ప్రోత్సహిస్తాం - విప్ బొలిశెట్టి శ్రీనివాస్





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** ప్రతిభ ఉన్న క్రీడాకారులు పుట్టిన చోటే ఉండిపోకూడదని వారి ప్రతిభకు సానపెట్టే విధంగా క్రికెట్ లీగ్స్ నిర్వహించి వారిని ఉన్నత శిఖరాలకు చేరుకునే విధంగా ప్రోత్సహించేందుకు తాము ముందుంటామని తాడేపల్లిగూడెం విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలో గత 13 రోజులుగా నిర్వహిస్తున్న బొలిశెట్టి క్రికెట్ లీగ్ గవర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి బొలిశెట్టి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుకే పరిమితం కాకుండా క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అదేవిధంగా బొలిశెట్టి క్రికెట్ లీగ్ నిర్వాహకులు తోపాటు గొర్రెల లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూడా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తాడేపల్లిగూడెంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటు వచ్చే ఏడాదిలోగా పూర్తి చేస్తామన్నారు. ప్రతిభగల క్రీడాకారులకు అవసరమైతే ఆర్థిక సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. 13రోజుల పాటు 44 టీములు పోటీ పోటీగా మ్యాచ్లో తలపడి క్రికెట్ లీగ్‌లో ఫైనల్‌కు చేరిన పండు లైన్స్ అజయ్ ఎలివేన్స్ టీం సభ్యులను బొలిశెట్టి శ్రీనివాస్ అభినందించారు. బొలిశెట్టి క్రికెట్ లీగ్ నిర్వాహకులు బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ బీసీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడంలో చిన్న, కరీం, సలాం వారి మిత్ర బృందం ఎంతగానో కష్టపడ్డారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, మద్దాల మణికుమార్, నీలపాల దినేష్, గట్టెం నాని, దాగరపు శ్రీను, బైనపాలపు ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర దీపారాధన



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** బిజెపి జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండలంలోని సీతారాంపురం గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర స్వచ్ఛత కార్యక్రమాలు చేసి దీపారాధన చేశారు. అంబేద్కర్ జన్మదినం సోమవారం కావడంతో ఆదివారం రాత్రి ఈ కార్యక్రమం చేపట్టాలని బిజెపి పార్టీ పిలుపునిచ్చింది. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పులపర్తి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలను నీళ్లతో కడిగి ముగ్గులు అలంకరించి సుద్ధి చేసి దీపారాధన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షులుమారంపూడి రాము, స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షులుమారు బోయిన రామాంజనేయులు ,పట్టుపు ముఖేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నరసాపురంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



**నరసాపురం, మేజర్ న్యూస్:** శ్రీ ఆదికేశవ ఎంబర్ మన్నారు స్వామి వారి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిసున్నారు. ఆదివారం ధ్వజారోహణ స్థానాచార్యులు కే వెంకటాచార్యులు, ప్రధాన అర్చకులు పెద్దింటి మోహన రామాచార్యులు నిర్వహించారు. ధ్వజారోహణకు రాజ పోషకులు శ్రీమాన్ అల్లూరి సీతారామరాజు, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా జరిగింది. శ్రీ ఆది కేశవ స్వామివారు ఉత్సవాల్లో భాగంగా పుష్పక వాహనోత్సవం, సింహ వాహనోత్సవము ఆలయ మాడవీధుల్లో జరిగింది. ఈ కార్యక్రమాలను దేవస్థానం చైర్మన్ పుప్పాల వెంకట కృష్ణ రావు, కార్య నిర్వహణ అధికారి ఆర్‌వివిఎస్ రామచంద్ర కుమార్‌లు పర్యవేక్షించారు.భక్తులు అధికంగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# నేడు జరిగే అంబేద్కర్ జయంతికి భద్రతా చర్యలు






### – పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమాలు

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు, డీస్పీ శ్రవణ్ కుమార్ సూచనల ప్రకారం కైకలూరు రూరల్ సర్కిల్ లోని అన్ని పోలీస్ స్టేషన్లు, తమ తమ ప్రాంతాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద భద్రతా ఏర్పాట్లను సీసీటీవీలో యొక్క పర్యవేక్షణలో పటిష్టంగా నిర్వహించనున్నాయి. అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులతో పోలీసు అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాల్లో, ఉత్సవాలు శాంతి యుతంగా జరిపేందుకు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా, విగ్రహాల వద్ద శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ, మరియు సామాజిక సామరస్యం పై దృష్టి సారించాలని సూచించారు. పోలీసు శాఖ తరఫున యువతకు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పట్ల నిబద్ధంగా వ్యవహరించాలన్నారు. అన్ని కార్యక్రమాలు నియమ నిబంధనలకు లోబడి నిర్వహించాల్సిందిగా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేస్తున్నది. ఈ కార్యక్రమంలో కైకలూరు రూరల్ సీఐ వి. రవికుమార్, కలిదిండి ఎస్ఐ, వెంకటేశ్వరరావు, మండవల్లి ఎస్ఐ, రామచంద్ర రావు, రూరల్ ఎస్సై రాంబాబు, ముదినేపల్లి ఎస్సై, భద్ర రావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వేలేరుపాడులో గాలివాన బీభత్సం

**తడిసిన పంటలు, రైతులకు నష్టం**

**చెట్టు పడిపోయి కూలిన గృహం**




**వేలేరుపాడు, మేజర్ న్యూస్ :** వేలేరుపాడులో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల గాలి,భారీ వర్షానికి రైతులకునష్టాన్ని మిగిల్చింది. రైతులు పంట పొలాల్లో ఆరబెట్టుకున్న మిర్చి పంట, కందులు, పొగాకు పంటలు వర్షానికి ముద్దై రైతులకు ఆర్థికంగా కుదేలు చేసింది. ఇప్పటికే దిగుబడులు తగ్గి సాగు ఖర్చులు పెరిగి నష్టాల ఊబిలో ఉన్న రైతులకు ఈ అకాల వర్షం "మూలిగే నక్కపై తాటిపండు పడ్డ "చందంగా మారింది. రహదారులు వెంట చెట్లు పడి ప్రయాణికులకు కొంత సేపు ఆటంకం చోటుచేసుకుంది. ఇదిలా ఉంటే రుద్రంకోట గ్రామములో చిట్టూరి.గోపాలకృష్ణ అనే రైతు గృహం గృహావరణలో గల వేప చెట్టు పడి గృహం కూలిపోయింది. దీనితో గృహోపకరణ సామాగ్రి దెబ్బతిన్నాయి. కుటుంబ సభ్యులకు ఎటువంటి ప్రమాదం జరగక పోగా పెద్ద మొత్తంలో నష్టపోయిన ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# టీటీడీలో గోవులు మృతి అంటు వైసిపి నేతల దుష్ప్రచారం

### – కరుణాకర రెడ్డి వ్యాఖ్యలపై ఎమ్మెల్యే చింతమనేని ధ్వజం



**పెదవేగి,మేజర్ న్యూస్:** ప్రజలు బుద్ధి చెప్పినా వైసీపీ తీరు ఇంకా మారలేదనీ, టీటీడీలో గోవులు మరణించాయంటూ వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి వైసిపి చేస్తున్న కుట్రలో భాగమే ఈ అసత్య ప్రచారాలు అని, ప్రజలు ఇలాంటి వైసిపి కుట్రల నుంచి అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఉదయం ఎమ్మెల్యే పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వింతలు స్వీకరించి సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీ పై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారనీ,మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారనీ అన్నారు. రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీ నీ అడ్డు పెట్టుకుని వైసిపి నాయకులు రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు అని,ఇది క్షమించరాని విషయం అని అన్నారు. గడిచిన 3 నెలల్లో వృద్ధాప్యం, వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడడం జరిగింది అని,కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్‌లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు టిటిడివి కాదు అని,ఎక్కడివో తెచ్చి వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై, తద్వారా కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని ఎమ్మెల్యే ఆరోపించారు. టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు పోలీసువారు పరిశీలించాలనీ ఎమ్మెల్యే చింతమనేని రాష్ట్ర డిజిపిని కోరారు.

# పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్లకు న్యాయం చేయాలి

**- ఏసీబీ,విజిలెన్స్ అధికారుల వేధింపులు ఆపాలి**




**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ లో పనిచేస్తున్న డిప్లమా ఇంజనీర్లకు తగిన న్యాయం చేయాలని అంతేకాకుండా విజిలెన్స్,ఏసీబీ అధికారుల నుండి వస్తున్న వేధింపులను ఆపాలని కోరుతూ ఆదివారం స్థానిక ఎండిఓ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్ల సంఘం ఆధ్వర్యంలో ఎగ్జిక్యూటివ్ కమిటీ రాష్ట్ర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరిస్తూ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే రవీంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ రహదారులు నిర్మాణాలు పూర్తయితే ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెట్టేవని తెలిపారు. అయితే ఆ రహదారుల నిర్మాణాలపై విజిలెన్స్ డిపార్ట్మెంట్ ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కేసుల నుండి తమకు మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు తమ సమస్యలను తెలియజేశామని అన్నారు.

ఇప్పటికే పలు దఫాలుగా ఉద్యమాలు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి హామీ లభించలేదని, అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపముఖ్యమంత్రి ఈ విషయంపై తక్షణమే స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సిహెచ్ మహంతి, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రెసిడెంట్ శాఖమూడి మురళీకృష్ణ, కార్యదర్శి బోసు బాబు, ప్రెసిడెంట్ కె రవీంద్ర,ఫైనాన్స్ సెక్రటరీ జి వెంకటరెడ్డి, ఆర్గనైసింగ్ సెక్రటరీ ఎ రాంబాబు,వైస్ ప్రెసిడెంట్ ఎమ్.సత్యనారాయణ, జాయింట్ సెక్రటరి ఎమ్విజయకుమార్,టి శ్రీనివాసరావు,కెటివిఎమ్ జగన్నాధరావు, ఐవికె విశ్వనాధ రాజు, కృష్ణమోహన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జీవో 35ను తక్షణమే సవరణ చేయాలి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 35 తక్షణమే సవరించాలని ఏపీ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జి.శ్రీధర్ రాజు,చుక్కా గోపాకృష్ణ అసోసియేట్ ప్రెసిడెంట్ కెవిఎన్ఎస్ పిఎన్ త్రినాధ్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ సంఘాలతో సమావేశం నిర్వహించకుండా జీవో 35ను విడుదల చేయడం తగదన్నారు. ఈ నిర్ణయంతో జిల్లా మండల పరిషత్తు ఇంజనీరింగ్ డివిజన్లలోని పరిపాలన అధికారాలు (ఏఓలు) ఉద్యోగోన్నతుల్లో అన్యాయం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ జీవో ను సవరణ చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు పవన్ కళ్యాణ్, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ (పంచాయతీరాజ్) మరియు కమిషనర్ వారిని డిమాండ్ చేస్తున్నామని వారు తెలిపారు.

## ఉల్లాసంగా - ఉత్సాహంగా మట్టలాదివారం : చిన్నారుల ర్యాలీ





ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : ఏసుక్రీస్తు సిలువ మరణం పొందక ముందు చివరిసారిగా ఎరుషలేమును దర్శించిన దినాన్ని పురస్కరించుకుని నిర్వహించే మట్టలాదివారము ముదినేపల్లి మండలంలోని ఎల్ఈఎఫ్ చిన్నారులు ,ఆర్సిఎం చర్చి సంఘ విశ్వాసులు పురవీధుల్లో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ది లేమెన్స్ ఇవాంజిలికల్ ఫెలోషిప్ చిన్నారులు పురవీధుల్లో పూలతో అలంకరించిన ఈత మట్టలు చేతబట్టి దావీదు కుమారునికి జయం,ప్రభువు పేరిట వచ్చు రాజు స్తుతింపబడును గాక అంటూ జయ జయ ధ్వనులతో చేసిన ర్యాలీ పురజనులను ఆకట్టుకుంది. ఈ మట్టలాదివారపు ఆరాధనలో ఆర్సిఎం చర్చి ఫాదర్ కమతం మరియదాసు,ఎల్ ఇ ఎఫ్ చర్చిలో ఇశ్రాయేలు ప్రత్యేక సందేశాలు ఇచ్చారు.

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కోసం పోరాటం

**- కిలోకు రూ.350 సరాసరి ధర ఇవ్వాలి**



**జీలుగుమిల్లి ,మేజర్ న్యూస్:** వర్జీనియా పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే పోరాటం చేయక తప్పదని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జీలుగుమిల్లి మండలంలోని దర్భగూడెంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో వర్జీనియా పొగాకు రైతుల గిట్టుబాటు ధర సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ గత సంవత్సరం వర్జీనియా పొగాకు సరాసరి ధర కిలోకు రూ.330 వరకు వచ్చిందన్నారు. ఈ సంవత్సరం పెట్టుబడి ఖర్చులు, కౌలు రేట్లు పెరిగాయన్నారు. గత సంవత్సరం వలె మార్కెట్ ధరలు ఉండే పరిస్థితి కనిపించడం లేదన్నారు. ఇప్పటికే వైట్ బర్లీ పొగాకు కొనుగోలు చేయడం లేదని చెప్పారు. వర్జీనియా పొగాకుకు తగిన ధర వచ్చేలా పొగాకు బోర్డు అధికారులు, ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో వివిధ పంటల రైతులకు కనీస ఖర్చులు కూడా రావడం లేదని రైతులు నష్టపోయి అప్పులు పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్జీనియా పొగాకు ఎకరా సాగుకు కౌలుతో కలిపి రూ.3లక్షలకు పైగా పెట్టుబడి అవుతోందన్నారు. పెరిగిన ఖర్చులకు అనుగుణంగా వర్జీనియా పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సిరిబత్తుల సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, బిక్కిన వీరసత్యం, సింహాద్రి శ్రీనివాసరావు పలువురు రైతులు పాల్గొన్నారు.

## దొరసానిపాడులో ఘనంగా మ్రాని కొమ్మల ఆదివారం



**ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్:** మండలం లోని రాళ్లకుంట విచారణ దొరసానిపాడు గ్రామంలో పవిత్రవారం ఆదివారం పురస్కరించుకొని ఉదయం 6 గంటలకు నిత్య సహాయమాత దేవాలయం నందు మ్రానికొమ్మల ఆదివారంను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాళ్ళకుంట విచారణ కర్తలు రెవ ఫాదర్ ఇ జీవరత్నం మాట్లాడుతు మ్రానుకొమ్మల ఆదివారం ను శ్రమల వారం అని అంటారు. ఒక వైపు అయన శ్రమల వృతంతాన్ని దుఃఖంతో స్మరిస్తూ పవిత్ర వారం లోకి అడుగు పెడుతున్నాము అని తపస్సు కాలం లోని 6వ ఆదివారం ను శ్రీసభ కొనియాడుతుంది అని శ్రీ సభ నందు ఈ మ్రానుకొమ్మల ఆదివారాన్ని 4,5శాతబ్దల నుండి కొనియాడటం ప్రారంభమైంది 2వ వ్యాటికన్ సభ ముందు ఈ రెండు ఆదివారలు జరుపుకొనే వారు అని,వివిధ ప్రాంతం లో పలు చెట్లు,రెమ్మలను మ్రానుకొమ్మలుగా ఉపయోగిస్తారు. ఈ మ్రానుకొమ్మలు విజయానికి సోంకేతం అశ్విర్వదించ బడిన మట్టలతో గ్రామ పురవిధుల్లో తిరిగిన అనంతరం దివ్యబలి పూజను సమర్పించారు.

## అంబేద్కర్ జయంతి ప్రశాంతంగా జరపాలి



**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్:** ఏలూరు రూరల్ ప్రాంతంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎటువంటి గొడవలు లేకుండ జయంతి వేడుకలు జరపాలని ఏలూరు రూరల్ ప్రాంతంలోని జాలిపూడి మాదేపల్లి ,లింగారావు గూడెం,కట్లపూడి గ్రామంలో సీఐ.సత్యనారాయణ,ఎస్సై దుర్గాప్రసాద్‌తో కలిసి పోలీస్ సిబ్బంది ఎటువంటి గొడవలు జరగకుండా జయంతి వేడుకలు జరపాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## సుస్థిర పాలనకు నాంది పలికిన కూటమి ప్రభుత్వం

**- ఎమ్మెల్యే బడేటి చంటి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** ప్రజలందరికీ మరిన్ని మేళ్ళు చేకూర్చిపెట్టే దిశగా కూటమి ప్రభుత్వం సుస్థిర పాలనకు నాంది పలికిందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి పలువురు వినతులందించేందుకు చేరుకున్నారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే బడేటి చంటి. వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అర్హులను గుర్తించి వారందరికీ అనేక మేళ్ళు చేకూర్చిపెట్టేందుకు శక్తివంచన లేకుండా కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. రానున్న రోజుల్లో అందరికీ మరింత మంచి జరిగేలా సుస్థిరపాలనకు నాందిపలికినట్లు చెప్పారు. అదేస్థాం యిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కూడా శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిరంజీవి, త్రిపర్ణ రాజేష్, మారం అను, చలువాది శివకృష్ణ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తున్న సామ్రాజ్యవాద దేశాలు




**ఏలూరు,మేజర్ న్యూస్:** సామ్రాజ్యవాద దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఆర్థిక పరమైన ఒత్తుడులు చేస్తూ పరోక్షంగా మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తున్నాయని ప్రముఖ వైద్య నిపుణులు వైయస్సార్ ప్రసాద్ తెలిపారు. ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం కపర్ది భవనంలో ఆదివారం సాయంత్రం భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం (ఇస్కాప్) సమావేశం జిల్లా అధ్యక్షులు కడుపు కన్నయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ యుద్ధం కానీ,పాలిస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు కానీ చూస్తుంటే 3వ ప్రపంచ యుద్ధానికి దారితీస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలపై అమెరికా లాంటి సామ్రాజ్యవాద దేశాలు ఆర్థికపరమైన ఒత్తిడిలకు గురిచేస్తూ తమ పెత్తనాన్ని ఆయా దేశాలపై కొనసాగించుటకు ప్రయత్నిస్తున్నాయని ఆయన తెలిపారు. కడుపు కన్నయ్య మాట్లాడుతూ భారత సంస్కృతిక సహకార స్నేహ బంధాల సంఘం రాష్ట్ర 20వ మహాసభలు ఈనెల 26,27 తేదీలలో తిరుపతి జిల్లా మదనపల్లిలో జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది వాకాడ రాజారావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,తదితరులు మాట్లాడారు. అనంతరం 17 మందితో జిల్లా కమిటీ ఎన్నికయింది. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ వైఎస్ఆర్ ప్రసాద్ అధ్యక్షులుగా కడుపు కన్నయ్య ప్రధాన కార్యదర్శిగా కేజే సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా చిక్కాభీమేశ్వరరావు, వాకాడ రాజారావు సహాయ కార్యదర్శులుగా డి లక్షణామూర్తి దుంగా దిలీప్ కుమార్ కోశాధికారిగా బట్టా మాణిక్యాలరావు ఎన్నికయ్యారు.

## నేడు కలెక్టరేట్‌లో జరగవలసిన పిజిఆర్ఎస్ రద్దు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఈ నెల 14వ తేదీ సోమవారం ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జరగవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)ను రద్దుపరచడమైనదని జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు సెలవు. ఈనెల 14వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను రద్దుపర్చుడమైనదని తెలిపారు.

## వెస్టన్ లవ్ సినిమా పూజా కార్యక్రమం : పలువురు నేతలు హాజరు



**జంగారెడ్డి గూడెం,మేజర్ న్యూస్:** పోలవరం జనసేన పార్టీ అబ్జర్వర్ రావి సౌజన్య కుమారుడు హీరోగా వెస్టన్ లవ్ అనే సినిమా ద్వారా కొత్త సినిమా ప్రొడక్షన్ ఆదివారం విజయవాడలో సౌజన్య ఇంటి వద్ద పూజా కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక మంత్రి కందుల దుర్గేష్,పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు, నరసాపురం శాసనసభ్యులు నాయకర్ పాల్గొన్నారు. ఈ సినిమా నిర్మాణానికి ప్రొడ్యూసర్ సౌజన్య కి మంత్రి,ఎమ్మెల్యేలు, జనసేన నాయకులు ఎన్‌డిఎ కూటమి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్‌టిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



కామవరపుకోట,మేజర్ న్యూస్: ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం వెళ్తూ మార్గ మధ్యలో ఆడమిల్లి లో జంగారెడ్డిగూడెం వైపు వెళ్తున్న ఏపీఎస్ ఆర్‌టిసి బస్సులో కామవరపుకోట బస్టాండ్ వరకు ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ప్రయాణం చేశారు. ఆయన ప్రయాణికులతో సంభాషిస్తు కూటమి ప్రభుత్వం పనితీరు గురించి, ఎమ్మెల్యేగా తన పనితీరు గురించి అడిగి తెల్సుకున్నారు. అందరూ ఇది మంచి ప్రభుత్వం – ఇది మన ప్రభుత్వం అని కితాబు ఇచ్చారు, ఎమ్మెల్యేగా మీ పనితీరు శభాష్ అని అందరూ మెచ్చుకున్నారు. కాగా ఏదైనా సమస్య ఉంటే ఆఫీస్‌కి ఎప్పుడైనా వచ్చి నన్ను కలవచ్చు అని ఎమ్మెల్యే తెలిపారు.

## నూర్ భాషా,దూదేకుల సంఘ యూత్ అధ్యక్షులుగా రఫీ



**ఏలూరు,మేజర్‌న్యూస్:**నూర్ భాషా, దూదేకుల సంఘ యూత్ అధ్యక్షులుగా రఫీ (అంబులెన్సు) ని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షులు షేక్ ఇబ్రహీం తెలిపారు.

యూత్ అధ్యక్షులకు,జిల్లా కమిటీ సభ్యులకు నాగూర్ వలి,ఇస్మాయిల్, రెహమ్ తుల్లాహ్‌కి రహీమ్‌కి జిల్లా సంఘం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే నియోజకవర్గాల కమిటీలను కూడా త్వరలోనే వేయడం జరుగుతుందన్నారు.

## జిల్లాలో అంబేద్కర్ జయంతి సందర్భంగా భద్రతా చర్యలు

**– పోలీస్ శాఖ అవగాహన కార్యక్రమాలు**





**ఏలూరు,మేజర్ న్యూస్:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు ఏలూరు,జంగారెడ్డిగూడెం,పోలవరం,నూజివీడు సబ్ డివిజన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లు తమ ప్రాంతాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాల వద్ద భద్రతా ఏర్పాట్లను సీసీటీవీలో పర్యవేక్షణలో పటిష్టంగా నిర్వహించనున్నాయి. అంబేద్కర్ యువ జన సంఘాల సభ్యులతో పోలీసు అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.ఈ సమావేశాల్లో ఉత్సవాలు శాంతి యుతంగా జరిపేందుకు తీసుకోవలసిన ముందు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా, విగ్రహాల వద్ద శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ,సామాజిక సామరస్యంపై దృష్టి సారించాలని సూచించారు. పోలీసు శాఖ తరపున యువతకు సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం పట్ల నిబద్ధంగా వ్యవహరించాలన్నారు.

## మొగల్తూరు మత్స్యకార కోపరేటివ్ సొసైటీ ఎన్నికలు పూర్తి



మొగల్తూరు,మేజర్‌న్యూస్:మొగల్తూరు గ్రామంలోని మత్స్యకార కోపరేటివ్ సొసైటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీకి చెందిన మోకా ఏడుకొండలు, కార్యదర్శిగా కొల్లాటి ముత్యాలరాజు బాధ్యతలు చేపట్టారు. సభ్యులుగా బర్రి పెద్దిరాజు, వాటాల సోమరాజు, మోకా రాంబాబు, మల్లాడి వెంకటేశ్వర్లు, కొల్లాటి భోగరాజు, కర్రి భాస్కర్ రావు, వాటాల లక్ష్మణస్వామి ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా, నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్‌ని జనసేన పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నాయకర్ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో మత్స్యకార సహాయ సంఘాల అధ్యక్షులుమైల వసంతరావు,కొల్లాటి గోపికృష్ణ పాల్గొన్నారు.

# షెడ్యూల్డు కులాల అభ్యర్దుల ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు షెడ్యూల్డు కులాల అభ్యర్దులు ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తులను https://apobmms.apcfss.in ద్వారా ఈ నెల 14వ తేదీ నుండి మే 10 వరకు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి కోరారు. నమోదు చేసుకున్న దరఖాస్తుదారులకు సంబంధిత మండల,మునిసిపల్ ఎంపిక కమిటీ (మండల,మునిసిపల్ అధికారి,బ్యాంకు బ్రాంచి మేనేజరు,కార్పోరేషన్ సిబ్బంది) ఆధ్వర్యంలో ముఖా ముఖీలు నిర్వహించి నియమ నిబంధనలననుసరించి వారి అర్హత మేరకు ఆర్థిక సహాయంనకు ఎంపిక చేయబడునన్నారు. దరఖాస్తు నమోదుకు కావలసిన ధ్రువ పత్రంలు అభ్యర్ధి వయస్సు 21 సం.ల నుండి 50 సం.ల మధ్య వుండవలెను.తెలుపు రేషను కార్డు కలిగియుండవలెను.కుల, ఉప కుల ధృవీకరణ పత్రం కలిగియుండవలెను.ఆధారు కార్డు కలిగియుండవలెను. రవాణా పథకములకు ఆర్థిక సహాయం కావలసిన అభ్యర్థులకు డ్రైవింగ్ లైసెన్సు ఉండాలన్నారు. ఏలూరు జిల్లాకు యస్.సి కార్యాచరణ ప్రణాళిక క్రింద 1,111 యూనిట్లకు రూ.46.44 కోట్ల పథక విలువతో లక్ష్యం కేటాయించారు. అందున, సబ్సిడీగా రూ.18.35 కోట్లు, బ్యాంకు ఋణముగా రూ.25.77 కోట్లు ,రూ.2.32.కోట్లు లబ్దిదారుని వాటాగా నిర్దేశించబడిందన్నారు.ఐ.యస్.బి సెక్టారు – టైపు– 1 క్రింద రూ.2.50 లక్షల నుండి రూ.2.95 లక్షల వరకు ఋణములకు రూ.1లక్ష సబ్సిడీతో ఋణములు మంజూరు చేయబడును. (లబ్దిదారుని వాటా – 5శాతము మిగిలిన మొత్తము బ్యాంకు ఋణము) ఐ.యస్.బి సెక్టారు – టైపు– 2 క్రింద రూ.3.10 లక్షల నుండి రూ.5 లక్షల వరకు ఋణములకు 40 శాతము సబ్సిడీతో ఋణములు మంజూరు చేయబడును. (బ్యాంకు ఋణము–55 శాతం లబ్దిదారుని వాటా – 5శాతము)ఐ.యస్.బి సెక్టారు – టైపు–3 క్రింద రూ.20 లక్షలకు రూ.8 లక్షల సబ్సిడీతో ఇ.వి.బ్యాటరీ ఛార్జింగ్ యూనిట్ ఋణము మంజూరు చేయబడును. (బ్యాంకు ఋణము–55 శాతము మరియు లబ్దిదారుని వాటా – 5శాతము)రవాణా పథకములలో రూ.3 లక్షల నుండి రూ.10 లక్షల వరకు ఋణములకు 40 శాతము నుండి 50 శాతము సబ్సిడీతో ఋణములు మంజూరు చేయబడును. (బ్యాంకు ఋణము–55 శాతము,లబ్దిదారుని వాటా – 5శాతము) వ్యవసాయ పథకము క్రింద రూ.10 లక్షలకు రూ.4 లక్షల సబ్సిడీతో 5గురు గ్రూపు సభ్యులకు వ్యవసాయ సంబంధమైన 10 డ్రోన్లు మంజూరు చేయబడును. లబ్దిదారుని వాటా – 5శాతము మిగిలిన మొత్తము బ్యాంకు ఋణం ఉంటూందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# విద్య, వైద్య రంగాల్లో అవసరమైన వారికి సహకారం





– అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

– కేంద్ర మంత్రి వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు

**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరంలోని కాపు సామాజిక వర్గంలో ఎందరో సన్నిహితులు ఉన్నారని , ఈ సామాజిక వర్గంలో వెనుకబడిన వారికి ప్రోత్సాహం అందించి విద్య వైద్య రంగాల్లో చేయూతనిచ్చి ఐక్యతగా సాగాలని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం బ్యాంక్ కాలనీలోని శ్రీకృష్ణదేవరాయ కళ్యాణ మండపంలో మన వారి కోసం మనం పేరుతో కాపు సామాజిక వర్గ ప్రముఖులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి భూపతిరావు శ్రీనివాస వర్మ మాట్లాడారు. తాను కెజి ఆర్ ఎల్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో స్టూడెంట్ యూనియన్ ఎలక్షన్లలో జాయింట్ సెక్రటరీగా పోటీ చేశానని, క్షత్రియ సామాజిక వర్గం నుండి తాను ఒక్కడినే విద్యార్థిని అయినప్పటికీ కాపు సామాజిక వర్గం విద్యార్థుల సహకారంతో విజయం సాధించానని గుర్తు చేసుకున్నారు. తన తండ్రి పేరిట ఏర్పాటు చేస్తున్న ట్రస్టు ద్వారా అవసరమైన వెనుకబడిన కాపు సామాజిక వర్గ విద్యార్థులకు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని ఆకాంక్షించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు,మన వారి కోసం మనం అధ్యక్షులు గన్నాబత్తుల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు చినిమిల్లి వెంకట రాయుడు, ఉపాధ్యక్షులు అడపా బాబ్జి, కార్యదర్శి ఆరేటి ప్రకాష్, కోశాధికారి వడుపు గోపి,తోట భోగయ్య, ఛాంబర్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ చుండూరి మల్లీశ్వరి, డాక్టర్ చుండూరి సాయిబాబు,కోళ్ల అబ్బులు, పుప్పాల శేషు, కోరా రామ్మూర్తి, డాక్టర్ ఇర్రింకి నరేష్, డాక్టర్ మేళం రంగారావు, టీ వీ వి ప్రసాద్, గ్రంధి సురేష్, కాగిత వెంకటరమణ, చెన్నంశెట్టి సత్యనారాయణ ,ఎస్.కృష్ణమో హన్,నల్లం చిట్టిబాబు, నందమూరి రాజేష్, బేతు కృష్ణారావు, కట్రెడ్డి సత్యనారాయణతో పాటు పలువురు కాపు ప్రముఖులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, ఎమ్మెల్యే అంజి బాబు, జనసేన జిల్లా అధ్యక్షులు చినబాబు ను మన వారి కోసం మనం సభ్యులు ఘనంగా సత్కరించారు. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మెంబర్గా నియమితులైన డాక్టర్ చుండూరు మల్లీశ్వరిని కూడా సత్కరించారు.

# మానవాళి పాప పరిహారం కోసం ఈ లోకానికి వచ్చిన ఏసుక్రీస్తు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** మానవాళి పాప పరిహారం కోసం ఏసుక్రీస్తు లోకంలోకి వచ్చారని సెయింట్ మార్క్ లూథరన్ చర్చ్ ప్యారిష్ పాస్టర్ ఆమెన్ అన్నారు. ఏసుక్రీస్తు ప్రభువుకి జయం అంటూ మట్టలు పట్టుకొని మట్టలాదివారాన్ని సెంట్ మార్క్ లూథరన్ చర్చ్ విశ్వాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మట్టలు పట్టుకొని వీధుల్లో తిరుగుతూ హోసన్న జయము హోసన్న జయము అంటూ ర్యాలీ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ ఆమెన్ మాట్లాడుతూ నశించిపోతున్న ఆత్మలను రక్షించుటకు పాపంలో ఉన్న వారిని విముక్తి చేయుటకు ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఉబ సూర్యప్రకాష్ రావు,డెలికేట్ కాశీ విమల కుమారి,బుదుపుల మాలిని,తలారి రాజు,గుర్రం యోహాను, కట్టా రత్న కుమారి,గేదెల ప్రసాద్,మద్ద ఆనంద్,బట్టు రవికుమార్ సంఘస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





– కేంద్ర మంత్రి వర్మ ,రాష్ట్ర మంత్రి డా. 'నిమ్మల'

– యలమంచిలి మండలంలో రూ.3.26 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

**యలమంచిలి,మేజర్ న్యూస్ :** యలమంచిలి మండలంలో ఆదివారం సాయంత్రం రూ.3.26 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర జల వనరులఅభివృద్ధి శాఖా మంత్రి డా.నిమ్మల రామా నాయుడు, కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా యలమంచిలి స్థానిక వైష్ణవాలయం వద్ద కూటమి ప్రభుత్వ మహా సభను నిర్వహించారు. సభాధ్యక్షులు మామిడి చెట్టి పెద్ది రాజు అధ్యక్షన జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం 150 సీట్లు తెచ్చుకుని ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసింది అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3 వేల పెన్షన్ ను 4 వేలుకి పెంచడం జరిగిందన్నారు. నెల మొదటి తేదీనే పిన్షన్ లబ్దిదారుల గడపకి చేరుతుందన్నారు. అలాగే ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను ప్రజలకు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. తాను రైతు కుటుంబం నుంచి వచ్చానని తన తండ్రి పొలం వెళితే ఆయనతో పాటు తాను కూడా పొలం గట్ల వెంట తన తండ్రితో నడిచి వెళ్ళే వాడినని ఆయన బాల్య జీవితాన్ని గుర్తుచేశారు. ఒక రైతు బిడ్డగా అన్నదాత రైతన్నలు పడుతున్న కష్టాలు తనకు తెలుసునన్నారు.పాలకొల్లు నియోజక వర్గంలో రైతుల కుసంభందించిన అన్ని రహ దారులను పంట కాలువలు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నానన్నారు.

రైతు పక్ష పాతిగా అహర్ని సలు కష్టించి అన్ని వర్గాల ప్రజలందరి సంక్షేమం కోసం పాటు పడు తున్నానన్నారు. అభి వృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి పని చేస్తు న్నానన్నారు గత ప్రభుత్వం ఏ.పినీ అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. అప్పు లు మాత్రం మిగిల్చిందన్నారు.ఈ కార్యక్రమంలో టీ.డిపీ రాష్ట్ర నాయ కులు పెచ్చెట్టి బాబు, ఆరిమెల్లి రామ శ్రీనివాస్, పీతల శ్రీనివాస్, బొప్పన కిషోర్,మాజీ ఏం.పి.పి.బొప్పన సుజాత,కడలి గోపాల్ రావు (గోపి),నార్ని సత్తిబాబు,టీడీపీ,జనసేనా, బి జె పి నాయకర్తలు పాల్గొన్నారు.

## నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా పిజిఆర్ఎస్ రద్దు

– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,మేజర్ న్యూస్:** ప్రతి సోమవారం నిర్వహించుకుంటున్న పిజిఆర్ఎస్ కార్యక్రమం ఈ నెల 14వ తేదీ సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు,డివిజన్, మండల స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలను కూడా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.

## భీమడోలు వ్యాప్తంగా ఘనంగా మట్టల ఆదివారం



**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు వ్యాప్తంగా క్రైస్తవ మందిరాలలో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని మట్టల ఆదివారం వేడుకలను క్రీస్తుభక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. పోలసానిపల్లి బేతెలు ప్రార్థనా మందిరం ఆధ్వర్యంలో క్రీస్తుభక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలువురు వాక్యోపదేశకులు యేసుక్రీస్తు పునరుద్ధానం గురించి ఆధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. అనంతరం గ్రామంలో క్రీస్తు భక్తులు యూదుల రాజా జయం హోసన్న హోసన్నా అంటూ మట్టలు చేత బూని గ్రామపురవీధులలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా బేతెలు ప్రార్థనామందిరం విచారణకర్త పాస్టర్ జాల ఎఫ్రెమ్ మాట్లాడుతూ గుడ్ ఫ్రైడేకి ముందుగా వచ్చే ఆదివారాన్ని మ్రానికొమ్మల ఆదివారంగా పిలుస్తారని ఈస్టర్ పర్వదినం గురించి వివరించారు. కార్యక్రమంలో సంఘస్తులు జి.వెంకటరత్నం, ఎర్మీయ, సుబ్రహ్మణ్యం, విశ్వాసులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టల ఆదివారం

– క్రైస్తవుల భారీ ర్యాలీ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** క్రైస్తవ సోదరులు మట్టల ఆదివారాన్ని ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ఆర్సీఎం చర్చ్ విచారణ గురువు రెవరెండ్ ఫాదర్ కళ్యాణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చర్చి ఆవరణ నుండి నిర్మల హాస్పిటల్, ఆర్టీసీ బస్టాండ్, లక్ష్మీ టాకీస్ మీదుగా బోసు బొమ్మ సెంటర్ వరకు భారీ ప్రదర్శన చేశారు. నిర్మల కాన్వెంట్ సిస్టర్స్, కతోలిక విశ్వాసులు మట్టలు చేతబూని హోసన్న, స్వామికి స్తోత్రం,యేసు రాజుకు జయము అంటూ పాటలు పాడుతూ,నినాదాలు చేస్తూ జంగారెడ్డిగూడెం పట్టణ పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫాదర్ కళ్యాణ్ కుమార్ నాయకత్వం వహించగా నిర్మల కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ అమలారాణి, నిర్మల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ సూపరింటెంట్ సిస్టర్ బిందు ఫిలిప్, కన్య స్త్రీలు, ఉపదేశులు, క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.